భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి

- ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అరికకెపూడి గాంధీ

పరిశ్రమను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, గాంధీ

చౌటుప్పల్‌రూరల్, నవంబర్ 16 : భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామ పరిధిలో శనివారం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యావరణహిత క్యారీ బ్యాగుల తయారీ పరిశ్రమను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే 589 పరిశ్రమలు ఉన్నాయని మరిన్ని పరిశ్రమలు వస్తే నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. పరిశ్రమ నిర్వాహకురాలు రమణిప్రసాద్ మాట్లాడుతూ డీఆర్‌డీఓ సాంకేతికత సాయంతో రూపొందించిన వేస్టేజిని మొక్కజొన్నతో కలిపి కేవలం 90 రోజుల్లో మట్టిలో కరిగి పోయో విధంగా క్యారీ బ్యాగులు తయారు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, టిఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే సుధీర్‌రెడ్డి, కోవీ జాతీయ అధ్యక్షురాలు లలితా, జగన్మోహన్‌రావు, డీర్‌డీఓ శాస్త్రవేత్త వీరబ్రహ్మం, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

విష్ణుకు భిక్షమయ్యగౌడ్ పరామర్శ

ఆత్మకూరు(ఎం)లో యాదమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భిక్షమయ్యగౌడ్

ఆత్మకూరు(ఎం), నవంబర్ 16 : మండల కేంద్రానికి చెందిన పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు తల్లి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్ శనివారం యాదమ్మ చిత్రపటానికి నివాళులర్పించి విష్ణును పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు కొరె భిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు లింగయ్య, ఉపేందర్‌రెడ్డి, బీరప్ప, విజయ్, శ్రీను, రమేశ్, సీనియర్ జర్నలిస్ట్ జహంగీర్ తదితరులున్నారు.

సుందరీకరణ పేరుతో బుల్డోజర్ రాజ్యం : ప్రసన్నరాజ్

మాట్లాడుతున్న ప్రసన్నరాజ్

రామన్నపేట, నవంబర్ 16 : మూసీ సుందరీకరణ పేరుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేదల ఇండ్లు కూలుస్తూ బుల్డోజర్ రాజ్యం తెచ్చిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్న రాజ్ విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని, ప్రక్షాళన పేరుతో ప్రజాధనాన్ని దోపిడీ చేసే కుట్రను మాత్రమే వ్యతిరేకిస్తుందన్నారు. నిపుణుల, డీపీఆర్ కమిటీ లేకుండానే రూ.లక్షన్నర కోట్లతో ప్రక్షళన అంటూ కార్పొరేట్ శక్తులకు మేలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. 11నెలలవుతున్నా హామీలు అమలులో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. మండల కేంద్రంలో నిర్మించే అంబుజా సిమెంట్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆలేరురూరల్, నవంబర్ 16 : మండలంలోని పటేల్‌గూడెంలో చిందు కళాకారుడు పిల్లుట్ల యాదగిరి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రూ.5వేలు అందించగా బీఆర్ఎస్ నాయకులు శనివారం మృతుడి కుటుంబ సభ్యులకు ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వెంటిక మధు, నాయకులు బండ జహంగీర్, శ్రీశైలం, రమేశ్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, గణేశ్ తదితరులున్నారు.

వ్యాసరచనతో విద్యార్థుల్లో మోథోశక్తి పెంపు : జయశ్రీ

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : వ్యాసరచన పోటీల్లో పాల్గొనడంతో విద్యార్థుల్లో మోథోశక్తి పెరుగుతుందని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ బండారు జయశ్రీ అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత అనే అంశంపై శనివారం నిర్వహించిన వ్యాసరచన పోటీలను ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠకులు మాటూరి బాలేశ్వర్, జ్ఞానేశ్వర్, గ్రంథాలయ అధికారి టి.మధుసూదన్‌రెడ్డి, టి.యాదగిరిస్వామి, కావ్య, శ్రీనివాస్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

గంధం ఊరేగింపు

గంధం ఊరేగిస్తున్న ముస్లింలు

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : పట్టణంలోని సయ్యద్ షా జమాలుల్ బహార్ రహమతుల్లా అలై దర్గాలో ఉర్సు ఉత్సవాల్లో భాగంగా శనివారం గంధం ఊరేగింపు నిర్వహించారు. మైమన్ మసీదు నుంచి ఊరేగింపు ప్రారంభించి ప్రధాన రహదారిలో అంబేద్కర్ చౌరస్తా, బాబు జగ్జీవన్‌రామ్‌చౌరస్తా, జగదేవ్ పూర్‌చౌరస్తా, జలీల్‌పుర, ఖాజీ మహిళ దర్గా వరకు నిర్వహించారు. కార్యక్రమంలో అబ్దుల్, మజీద్, మహ్మద్ జలీల్, మహ్మద్ సిద్, పాషా, ఎజాస్, ముజాఫర్, అక్రం పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

విద్యార్థినులకు సైకిళ్లు అందిస్తున్న జూబ్లీహిల్స్ రోటరీక్లబ్ సభ్యులు

బొమ్మలరామారం, నవంబర్ 16 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న 8 మంది బాలికలకు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బాలకొటిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న బాలికలు ఇబ్బందులు పడకుండా సైకిళ్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రోజారాణి, జీహెచ్ఎం వరలక్ష్మి, రోటరీ క్లబ్ సభ్యులు వెంకట్, ఉపాధ్యాయులు మహేశ్, సుహాసిని, జగన్, విజయభారతి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

రాజాపేటలో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

రాజాపేట, నవంబర్ 16 : ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో 2023 సంవత్సరంలో రూ.3.24 కోట్లతో జరిగిన పనులపై క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఈఓ శోభారాణి, అడిషనల్ డీఆర్‌డీఓ సురేశ్, ఎస్ఆర్‌పీ రమేశ్, ఎస్‌వీఎం దత్తు, ఏపీఓ ఉపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కిషన్, ఏపీఓ కరుణాకర్, ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహుడికి తిరుకల్యాణం

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్ 16 : లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం శనివారం వైభవంగా సాగింది. సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి, తిరువారాధన, ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరుపగా నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. క్షేత్రపాలకుడికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం సువర్ణపుష్పార్చన జరిపి, సాయంత్రం స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ, సహస్రనామార్చన, తిరువారాధన, శయనోత్సవం చేపట్టారు. కార్తీకమాసం మూడో శనివారం కావడంతో స్వయంభూ పంచనారసింహ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సుమారు 28 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, అన్ని విభాగాలను కలుపుకొని రూ. 48,61,130 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

మత్స్యాద్రి ఆదాయం రూ.15,53,621

వలిగొండ, నవంబర్ 16 : మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంపై శనివారం హుండీ లెక్కించారు. నాలుగు నెలల ఇరవై రోజులుకు గాను ఆదాయం 15,53,621 రూపాయలు సమకూరిందని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ భువనగిరి డివిజన్ పర్యవేక్షణ అధికారి వెంకటలక్ష్మి, చైర్మన్ కొమ్మారెడ్డి నరేశ్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు బండి రవి, జి.జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీను, కరుణాకర్, కెనరా బ్యాంక్ మేనేజర్ సురేశ్, కార్తీక్ పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

- కర్రతో కొట్టి చంపిన పాత నేరస్తుడు

మృతదేహంతో ఇంటి ముందు నిరసన తెలుపుతున్న బంధువులు

రాజాపేట, నవంబర్ 16 : మండలంలోని రఘునాథపురంలో శనివారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు మజ్జిగ యాదగిరి(55) ఎప్పటిలాగే శనివారం ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి సైకిల్‌పై ఇంటికి వస్తున్నాడు. ఆదే గ్రామానికి చెందిన వండ్లకొండ నాగరాజు దారికాచి కర్రతో యాదగిరిపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో యాదగిరి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దాడి అనంతరం నాగరాజు పారిపోతుండగా గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలాన్ని యాదగిరిగుట్ట ఏసీపీ రమేశ్‌కుమార్, సీఐ రమేశ్ సందర్శించి వివరాలను సేకరించారు. రాచకొండ క్లూస్ టీం పరిశీలించి, హత్యకు వాడిన కర్రను స్వాధీనం చేసుకున్నారు. మృతుడికి భార్య, ఐదుగురు కుమార్తెలున్నారు.

మృతదేహంతో నిరసన

వడ్లకొండ నాగరాజు పాత నేరస్తుడు. ఓ ఇంటిపై కిరోసిన్ పోసి నిప్పటించిన కేసులో జైలుశిక్ష కూడా అనుభవించాడు. ఇటీవల క్షమాబిక్షపై విడుదలైన నాగరాజు.. గ్రామంలో అందరినీ డబ్బులు అడుగుతూ ఇవ్వకపోతే భయభ్రాంతులకు గురి చేసేవాడు. అతడి చేష్టలకు విసిగిన తల్లి వడ్లకొండ బాలలక్ష్మి, గ్రామస్తులు మూడ్రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు పట్టించుకోకపోవడంతో నాగరాజు మద్యానికి అలవాటు పడి ఊర్లో చిల్లరగా తిరుగుతూ అందరినీ విసిగిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే హత్య జరుగడంతో ఫిర్యాదు చేసినప్పుడే నాగరాజును అదుపులోకి తీసుకుంటే దారుణం జరిగుండకపోవచ్చని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల నిరక్ష్యాన్ని నిరసిస్తూ మృతదేహంతో నాగరాజు బంధువుల ఇంటి ముందు బైఠాయించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. పోలీసులు ఎంత చెప్పినా వినకుండా సుమారు 6 గంటల పాటు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించకుండా నిరసన తెలిపారు. ఎసీపీ రమేశ్ కలుగజేసుకొని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకొని తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం వివాదం సద్దుమణిగింది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉపేందర్ యాదవ్ తెలిపారు. అయితే హత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తేలనుంది.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

అయ్యప్పస్వామి ఆలయంలో హోమం పూజలు చేస్తున్న భక్తులు

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : పట్టణ పరిధిలో గల శబరినగర్‌లోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం మండల పూజ నిర్వహించారు. గణపతి హోమం, ధ్వజారోహణం, గోపూజ, మహాసుదర్శన హోమాన్ని అర్చకుడు బ్రహ్మశ్రీ శివకిరణ్‌శర్మ చేపట్టారు. అయిత రాములు, నూనె వెంకటేశ్వర్లు, మంచాల ప్రభాకర్, దిడ్డి సత్యం పాల్గొన్నారు.

చైతన్య సదస్సును విజయవంతం చేయాలి : నర్సింహ

చైతన్య సదస్సు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

వలిగొండ, నవంబర్ 16 : గొర్రెల, మేకల పెంపకం దారులకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీన స్థానిక సాయిగణేశ్ పంక్షన్ హాల్‌లో నిర్వహించే చైతన్య సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. మండల కేంద్రంలో శనివారం సంఘం సమావేశంలో ఆయన హాజరై సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బుగ్గ చంద్రమౌళి, కొండె శ్రీశైలం, చేగూరి నర్సింహ, దయ్యాల శ్రీశైలం, బుగ్గ రాములు, మెరుగు వెంకటేశం పాల్గొన్నారు.

సిరిపురంలో ఆధ్యాత్మిక బోధనలు

సిరిపురంలో ప్రవచనాలు చేస్తున్న శ్రీనివాస్

రామన్నపేట, నవంబర్ 16 : టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మండలంలోని సిరిపురం గ్రామంలో గల భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధించారు. ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు మానం శ్రీనివాస్ భక్తులకు కార్తిక మాస విశిష్టత, పూజ విధానాన్ని తెలియజేశారు. ఈ నెల 17వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలయ చైర్మన్ ఏండ్ల నాగమణి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సహస్ర దిపోత్సవం, ఆకాశ దిపోత్సవాన్ని నిర్వహించారు. టీటీడీ ఆర్గనైజర్ సేవ్లా నాయక్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విద్యార్థులకు మందులు అందిస్తున్న జలేంధర్‌రెడ్డి

చౌటుప్పల్‌రూరల్, నవంబర్ 16 : మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్‌లో శనివారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరీక్షలు చేసి మందులను అందించారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి జలేంధర్‌రెడ్డి, డాక్టర్ జయంత్, హెచ్ఎం ఎస్ దుర్గయ్య, సాయికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఏబీవీపీ విద్యార్థుల ముందస్తు అరెస్ట్

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 16 : ఐఐటీ బాసరలో జరిగిన విద్యార్థిని హత్య కేసు గురించి ప్రశ్నించినందుకు గాను ఏబీవీపీ విద్యార్థులను మండల కేంద్రంలో పోలీసులు శనివారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అభిరాం, సంపత్, శివను అరెస్ట్ చేశారు.

ప్రజావాణి రద్దు : కలెక్టర్

భువనగిరికలెక్టరేట్, నవంబర్ 16 : గ్రూప్-3 పరీక్ష, సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు

తిమ్మాపురం వాసికి గ్రూప్ -4 ఉద్యోగం

తుమ్మల శ్రవణ్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎం), నవంబర్ 16 : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన తుమ్మల శ్రవణ్‌రెడ్డి గ్రూప్-4 పరీక్షలో ప్రతిభ చాటి మున్సిపల్ వార్డు ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శ్రవణ్‌రెడ్డిని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు, మిత్రులు శనివారం అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- శుభ కార్యానికి వెళ్తుండగా ఘటన

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 16 : మండలంలోని నమాత్‌పల్లి గ్రామ సమీపంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు.. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలానికి చెందిన అఫ్జల్(30) భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామంలో సమీప బంధువుల ఇంట్లో జరుగనున్న శుభకార్యానికి తన బైక్‌పై బయల్దేరాడు. భువనగిరి నుంచి వస్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న గడ్డి ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలై అఫ్జల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పత్రికలతో సమస్యల పరిష్కారం : టీయూడబ్ల్యూజే

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : ప్రజలు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారిధిగా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్ అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ పత్రిక దినోత్సవాన్ని నిర్వహించారు. గడసందుల నాగరాజు, మరికొండ మల్లేశ్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తూముకు షటర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెలేకు వినతి

వలిగొండ, నవంబర్ 16 : మండలంలోని గోకారం గ్రామంలో గల రామసముద్రం చెరువుకు తూము షటర్లు, ధర్మారెడ్డిపల్లి కత్వాకు గేట్లు ఏర్పాటు చేసి సమస్య తీర్చాలని గ్రామ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు తుర్కపల్లి సురేందర్ శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కవిడె సురేశ్, చెర్క వెంకటేశం, నారి రామస్వామి, జంగయ్య, తూర్పినూరి శంకరయ్య, నారి వెంకటేశం పాల్గొన్నారు.

'నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 16 : మండలంలోని జూలూరు పీఏసీఎస్‌లో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మాజీ డైరెక్టర్లు పాటి బుచ్చిరెడ్డి, వాకిటి మల్లారెడ్డి, బొబ్బల బాలకృష్ణారెడ్డి, గట్టు రామ్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీఏసీఎస్ చైర్మన్, సీఈఓల అవినీతిపై స్థానిక ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, డీసీఓ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అవినీతికి పాల్పడిన రూ.52 లక్షలను నేటికీ రికవరీ చేయలేదని విమర్శించారు. డైరెక్టర్లతో సంప్రదింపులు, తీర్మానాలు లేకుండానే నిధులు డ్రా చేసి దుర్వినియోగానికి పాల్పడ్డారని, నిధులను తమ సొంతానికి వాడుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకొని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

అయ్యప్ప దీక్ష పవిత్రమైంది : మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్, నవంబర్ 16 : నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష పవిత్రమైందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని సత్యదేవా సహిత అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు : డీఎస్ఓ వనజాత

జగత్‌పల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న సివిల్ సప్లయ్ జిల్లా అధికారి వనజాత

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 16 : ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాత అన్నారు. మండలంలోని అలీనగర్, జగత్‌పల్లి గ్రామాల్లో తాసీల్దార్ మహేందర్‌రెడ్డితో కలిసి శనివారం ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యానికి మచ్చలు రావడంతో కొనుగోలు చేయడం లేదని రైతులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డీఎస్ఓ రైతులకు హామీ ఇచ్చారు. ఆమె వెంట ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, డీటీసీఎస్ బాలమణి, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే కుంభం


బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, నవంబర్ 16 : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు నిర్మించే బీటీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలో మరిన్ని అభివృద్ధి పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. .కార్యక్రమంలో భీమానాయక్, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

గ్రామాల అభివృద్ధి కోసం దివీస్ లేబోరెటరీస్ కంపెనీ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోకారం గ్రామంలో రూ.19.76 లక్షలతో దివీస్ ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్న మహిళా సంఘం భవన నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథరావు, పీఆర్ఏఈ మహేశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేశ్, మాజీ సర్పంచ్ తుర్కపల్లి మాధవి సురేందర్, కంపెనీ ప్రతినిధులు బి.గోపి, సాయికృష్ణ పాల్గొన్నారు.

చేనేత కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం : బాలస్వామి

రాజ్‌కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న బాలస్వామి

ఆలేరు టౌన్, నవంబర్ 16 : రాష్ట్రంలోని చేనేత కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పద్మశాలి రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆడెపు బాలస్వామి అన్నారు. ప్రజ్ఞాపూర్‌లో శనివారం సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కార్యదర్శిగా నియామక పత్రాన్ని ఆయన అందుకొని మాట్లాడారు. చేనేత కళాకారులకు పనిలేక, తిండిలేక, అప్పుల భాధతో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సిరిసిల్ల చేనేత కళాకారులకు, మర మగ్గాల కళాకారులకు చేతి నిండా పని లభించేదన్నారు. గతంలో ఉన్న పథకాలు ట్రిప్పు, నేతన్న భీమా, యారన్ సబ్సిడీ వంటి పథకాలను పునరుద్ధరించడానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకొస్తామన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి : అనూరాధ

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనూరాధ

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : డిసెంబర్ 15, 16, 17 తేదీల్లో చౌటుప్పల్లో జరిగే సీపీఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనూరాధ అన్నారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో శనివారం సీపీఎం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, బర్ల వెంకటేశం, కల్లూరి నాగమణి, చింతల శివ, బాలకృష్ణ రాహుల్, సుందరయ్య, అంజయ్య, సలీం, రవి పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడిగా చంద్రమౌళి

చంద్రమౌళి

రాజాపేట, నవంబర్ 16 : మండల ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడిగా